క్లుప్తంగా

వైద్య సిబ్బందిని నియమించాలి

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్ హెల్త్ సెంటర్‌లో రెగ్యులర్ డాక్టర్‌ను, వైద్య సిబ్బందిని వెంటనే నియమించాలని ఎస్ఎస్‌యూఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం వారు హెల్త్‌సెంటర్ ఎదుట ధర్నా నిర్వహించారు. తెయూ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు కొమిరె శ్రీశైలం మాట్లాడుతూ.. వర్సిటీ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి స్పందించి హెల్త్ సెంటర్, హాస్టల్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేవారు. నాయకులు మహేష్, అభినయ్, సాగర్ నాయక్, రాజేందర్, రాము, విజయ్, అనిల్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నిజామాబాద్‌నాగారం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని భవన నిర్మాణరంగ కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం నగరంలో ధర్నా నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి కల్లెడ గంగాధర్ మాట్లాడుతూ.. 14 రంగాల కార్మికులకు అన్ని రకాల ప్రభుత్వ వసతులు అందేలా పథకాలను ప్రవేశపెట్టాలన్నారు. నాయకులు వేణు, హరీఫ్, రమేష్, శ్రీకాంత్, జానయ్య, రాజయ్య, గంగామణి, రవి, కమలాకర్, రమేష్ యాదగిరి, కార్మికులు ఉన్నారు.

ఆరోగ్య బీమాతో ఆర్థిక ధీమా



ఖలీల్‌వాడి: ఆరోగ్య బీమా చేయడం ద్వార వైద్యానికి ఆర్థిక ధీమా ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్య బీమా చేయించుకోవాలని న్యూ ఇండియా బీమా కంపెనీ, హైదరాబాద్ ప్రధాన కార్యాలయం మెడిక్లయిమ్ వైద్యురాలు క్రాంతిరేఖ తెలిపారు. నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో శనివారం బీమా కంపెనీ, మెడికవర్ ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె పాల్గొని, మాట్లాడారు. అనంతరం పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. నిజామాబాద్ డివిజనల్ మేనేజర్ శ్యామ సుందరి, అధికారులు జాదవ్ జ్ఞానేశ్వర్, రవిశాస్త్రి, బాలాజీ, అంజాద్, మెప్మా అధికారి మాధురి, శోభారాణి, వైద్యులు రచన, స్పందన పాల్గొన్నారు.

'జనవరి ఒకటి దండగ'



నిజామాబాద్ సిటీ: భారతీయ సంస్కృతి సంప్రాదాయల ప్రకారం హిందువులకు ఉగాది పండుగ కొత్త సంవత్సరమని, జనవరి ఒకటి దండగ అంటూ ఆర్యసమాజం ఇందూరు ప్రతినిధులు తెలిపారు. ఈమేరకు నగరంలో శనివారం వారు ప్రజా చైతన్యయాత్ర నిర్వహించారు. ప్రజలందరూ విదేశీ సంస్కృతిని విడనాడి స్వదేశీ సంస్కృతిని కాపాడాలని కోరారు. ఆర్యసమాజం అధ్యక్షుడు కరిపె సూర్యప్రకాష్, కార్యదర్శి చౌటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం



నిజామాబాద్‌అర్బన్: నగరంలో శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆవిర్భావ దినోత్సవాన్ని సంఘ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నగర అధ్యక్షుడు విశాల్ జెండావిష్కరణ చేసి, మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే విద్య వ్యతిరేక విధానాలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటాలు నిర్వహింస్తుందన్నారు. నాయకులు గణేష్, సందీప్, వేణు, శైలజ, శివకుమార్, నిఖిల్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి



నిజామాబాద్‌అర్బన్: విద్యారంగంలో సమస్యల పరిష్కారానికి విద్యార్థులు ఉద్యమించాలని మానవహక్కుల వేదిక రాష్ట్ర నాయకుడు గొర్రెపాటి మాధవరావు అన్నారు. నగరంలో శనివారం పీడీఎస్‌యూ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. నాయకులు గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్, కార్తీక్, ప్రిన్స్, దేవిక, మనోజ్, రవీందర్, నిఖిల్, అక్షయ్, వంశీ, స్వాగత్, గౌతమి, కవిత పాల్గొన్నారు.

అర్హులకు 'డబుల్' ఇళ్లు అందించాలి

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్‌పాల్



కలెక్టరేట్ వద్ద మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా

సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో 648 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తయి మూడేళ్లు గడుస్తుందని, వెంటనే పూర్తయిన ఇళ్లను అర్హులకు అందజేయాలని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ఈమేరకు శనివారం నగరంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును ఎమ్మెల్యే కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. పూర్తయిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు శిథిలావస్థకు చేరుతున్నాయని తెలిపారు. అధికారులు సంబంధిత కాంట్రాక్టర్‌ను పిలిచి మరమ్మతులు చేయించాలని, రూ.కోటీ 25లక్షలు మంజూరయ్యాయని, వెంటనే మరమ్మతు పనులు ప్రారంభించాలని పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గంలో అనేకమంది అద్దె ఇళ్లల్లో ఉంటూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వమే పీఎం ఆవాస్ యోజన కింద నిధులు మంజూరు చేసిందని తెలిపారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి, వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి, అర్హులైన వారికి అందజేద్దామని పేర్కొన్నారు. నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, ఆనంద్, భాస్కర్, పవన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రామమందిర నిర్మాణం మహాద్భుతం

నిజామాబాద్ సిటీ: అయోధ్యలో రామమందిర నిర్మాణం మహాద్భుతమని, నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న రామ మందిరం నిర్మాణం చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యానారాయణ గుప్తా అన్నారు. శనివారం నగరంలోని దేవిరోడ్డు హనుమాన్ మందిరం నుంచి జరిగిన అయోధ్య పూజిత అక్షింతల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కలశ పూజ నిర్వహించి శోభయాత్రలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి అయోధ్య రామ మందిరం నిర్మాణం కోసం ఎదురు చూస్తున్నామని త్వరలోనే రామ మందిరాన్ని దర్శించుకోబోతున్నామన్నారు. అయోధ్య నుంచి అక్షింతలు జిల్లాకు తీసుకొచ్చి పుర విధుల గుండా శోభాయాత్ర నిర్వహించారని, సోమవారం నుంచి ప్రతి ఇంటికి అక్షింతలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున హిందూ బంధువులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ శోభాయాత్రలో పెద్దఎత్తున నగర ప్రజలు మహిళలు నృత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ అధ్యక్షుడు దినేశ్ ఠాకూర్, ధాత్రిక రమేశ్, రోషన్ లాల్, పవన్ ముందర, తారక్ వేణు, వనిత సురేష్, మల్లేష్ గౌడ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ఆఫీసర్స్ క్లబ్‌ను పరిరక్షించుకుంటాం



మాట్లాడుతున్న క్లబ్ ప్రతినిధులు

సుభాష్‌నగర్/ఖలీల్ వాడి: 70 ఏళ్ల చరిత్ర కలిగిన నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్‌ను ఎక్కడికి తరలించకుండా కాపాడుకుంటామని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్ పేర్కొన్నారు. నగరంలోని ఆఫీసర్స్ క్లబ్ ఆవరణలో శనివారం క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా తాహెర్ బిన్ హందాన్, సెక్రటరీగా చిల్వేరి సత్యం, జాయింట్ సెక్రటరీగా వెంకట్ రాములు, ట్రెజరర్‌గా గంగాకిషన్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా తాహెర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పాలనలో పాత కలెక్టరేట్ ఆవరణతోపాటు పలు భవనాలు, ఆఫీసర్స్ క్లబ్‌ను కళాభారతి నిర్మాణం కోసం కేటాయించారని గుర్తు చేశారు. క్లబ్‌ను ఎట్టి పరిస్థితుల్లో తరలించబోమని అన్నారు. నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో సామాజిక, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. క్లబ్ ప్రతినిధులు సంజీవరెడ్డి, శంకర్, రామరాజు, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఖిల్లా రామాలయం అభివృద్ధికి కృషి



డిచ్‌పల్లి: డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం అభివృద్ధికి కృషి చేస్తానని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం శనివారం ఆయన తొలిసారిగా ఖిల్లా రామాలయాన్ని సందర్శించి, పూజలు నిర్వహించారు. ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా మార్చడానికి అవసరమైన సహకారం అందజేస్తానన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ పొద్దుటూరి మహేందర్‌రెడ్డి ఎమ్మెల్యేను సత్కరించారు. నాయకులు అమృతాపూర్ గంగాధర్, శేఖర్‌గౌడ్, ముప్ప గంగారెడ్డి, గడీల రాములు, సంతోష్‌రెడ్డి, బూస సుదర్శన్, గురడి నర్సారెడ్డి, పాలసాని శ్రీనివాస్, వాసు, ధర్మాగౌడ్, ఏజీదాస్ పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల శోభాయాత్ర



సిరికొండ: మండలంలోని న్యావనంది, గడ్కోల్, తూంపల్లి తదితర గ్రామాల్లో అయోధ్య రాముల వారి అక్షింతల శోభాయాత్రను శనివారం వైభవంగా నిర్వహించారు. పల్లకీలో స్వామివారి ఉత్సవ మూర్తులను ఉంచి, ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో శోభాయాత్రకు స్వాగతం పలికారు. నాయకులు అల్లూరి రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మోపాల్: అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముని అక్షింతలను శనివారం మండలంలోని మంచిప్ప గ్రామంలో ఊరేగించారు. అక్షింతలను ప్రతి ఇంటికి అందజేస్తామని నాయకులు తెలిపారు. సర్పంచ్ సిద్ధార్థ, ఉపసర్పంచి జగదీష్, హిందూ వాహిని అధ్యక్షుడు వడ్ల ప్రసాద్, వీడీసీ అధ్యక్షుడు నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

చక్రంగుడిలో తిరుప్పావై ప్రవచనాలు

నిజామాబాద్ సిటీ: నగరంలోని బ్రహ్మపురి లక్ష్మివెంకటేశ్వరస్వామి ఆలయం (చక్రంగుడి)లో ధనుర్మాస సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి తిరుప్పావై పాశురాల ప్రవచన కార్యక్రమం కొనసాగుతోంది. శనివారం 15వ పాశురార్థాన్ని ఆలయ అర్చకుడు సేనాపతి సంపత్‌కుమార్ వివరించారు. జనవరి 14 వరకు ప్రతిరోజు రాత్రి 7. 30 గం నుంచి 8.30 గం వరకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందాళై హయగ్రీవాచార్యులు తెలిపారు.

'ప్రజాపాలన'ను సద్వినియోగం చేసుకోవాలి



బర్దిపూర్ గ్రామంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి..



సర్పంచ్‌తండాలో దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీవో రాజేంద్రకుమార్



నర్సింగ్‌పల్లిలో..



ధర్మారం(బి) గ్రామంలో..

సాక్షి నెట్‌వర్క్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ప్రజాపాలన' కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో శనివారం ప్రజాపాలన కార్యక్రమం కొనసాగింది. డిచ్‌పల్లి మండలంలోని బర్దిపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉందని అన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు త్వరలోనే గ్రామానికి ఆర్టీసీ బస్సు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. డిచ్‌పల్లి మండలంలో శనివారం 3198 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటి వరకు మొత్తం 9470 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు, తహసీల్దార్ రాజేందర్ తెలిపారు. సిరికొండ మండలంలోని సర్పంచ్‌తండాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్ తనిఖీ చేశారు. అలాగే అన్ని మండలాలు, గ్రామాల్లో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. సందేహాలున్న వారికి అవగాహన కల్పిస్తున్నారు.

సంక్షిప్తం

రాష్ట్రస్థాయి క్రీడాకారిణికి సన్మానం



నిజామాబాద్‌అర్బన్: జిల్లాకు చెందిన బెజుగం శ్రీజ ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. దీంతో శనివారం ఆమెను నగరంలో పీఆర్టీయూ నాయకులు ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్ గౌడ్, మురళి, రవీందర్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, అభిమన్యు, ప్రతాపరెడ్డి, సాయిరెడ్డి, రవీందర్, సత్యనారాయణలు పాల్గొన్నారు

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



డిచ్‌పల్లి: ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి అండర్ -14 నెట్‌బాల్ టోర్నీకి మండలంలోని సుద్దులం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని భావన ఎంపికైంది. దీంతో శనివారం విద్యార్థినిని హెచ్ఎం గంగారాం, సర్పంచ్ వెంకటేష్, ఉప సర్పంచ్ రాంరెడ్డి, ఎంఎస్‌సీ చైర్మన్ భూమేశ్వర్, వీడీసీ సభ్యులు, పీఈటీ రమేష్ అభినందించారు.

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల విద్యార్థినులు శరణ్య, నక్షత్ర జాతీయస్థాయి బేస్‌బాల్ టోర్నీకి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సంగీత శనివారం తెలిపారు. వచ్చే నెల 3 నుంచి 6వరకు ఛత్తీస్‌ఘడ్‌లో జరగబోయే జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీల్లో వారు పాల్గొంటారన్నారు. ఈమేరకు విద్యార్థినులను శనివారం ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్ నీరజారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కిషన్, పీఈటీ జోత్స్న, టీచర్స్ అభినందించారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకుసాగాలి



సిరికొండ: విద్యార్థి దశలోనే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలని నిజామాబాద్ ఏసీపీ కిరణ్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో స్పోర్ట్స్‌మీట్ కార్యక్రమానికి శనివారం ఏసీపీ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. అనంతరం వాలీబాల్, కబడ్డీ, ఖోఖో ఇతర క్రీడా పోటీల్లో విజేతలకు ఏసీపీ పతకాలను అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ధర్పల్లి సీఐ సైదా, ఎస్సై రమేష్, ప్రిన్సిపాల్ నర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఆటో డ్రైవర్ ఇస్మాయిల్ గత నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబానికి శనివారం రూ.30,450 నగదును గ్రామస్తులు అందజేశారు. సంతోష్, గొల్ల లింబాద్రి, కొమ్మెటి రవీందర్, ఇమామ్, గఫార్, సంతోష్ పాల్గొన్నారు.

ఘనంగా న్యూఇయర్ వేడుకలు



నిజామాబాద్ రూరల్: మండలంలోని మహాలక్ష్మీనగర్, మాధవనగర్ గ్రామాల్లో గల రేన్‌బో పాఠశాలల్లో శనివారం న్యూఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెట్ శ్రీధర్, ప్రిన్సిపాల్ కీర్తి పిల్లలతో కలిసి కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు.

ప్రశంసాపత్రం అందజేత



ఖలీల్‌వాడి: జూనియర్ ఛాంబర్స్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఇండియా జోన్ 12 ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో 'నాయకత్వం, యాజమాన్యం, గ్రామీణ ప్రాంత యువతకు వ్యాపార రంగంలో అవకాశాలను కల్పించడం ఎలా' అనే అంశంపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈశిక్షణలో ఉత్తమ సభ్యుడిగా ఎంపికైన హ్యూమన్ రైట్స్ ప్రతినిధి, జేసిఐ నిజామాబాద్ స్ఫూర్తి ప్రోగ్రాం డైరెక్టర్ ఉట్నూర్ నరేష్‌కి ప్రశంసాపత్రం అందజేశారు. ప్రతినిధులు గోవింద్ కన్నాని, వజ్జ మహేందర్, వజ్జ నవనీత, సూర్య కిరణ్, శివ నారాయణ్, సలవాడి వెంకటేష్ ఉన్నారు.

ఆరోగ్యంగా ఉంటే సంపద ఉన్నట్లే



నిజామాబాద్‌నాగారం: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటే సంపద ఉన్నట్లేనని డీఎంహెచ్‌వో సుదర్శనం తెలిపారు. నగరంలోని స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం రాజరాజేశ్వరి మహిళా సంఘం జనరల్ బాడీ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎంహెచ్‌వో హాజరై మాట్లాడారు. సెక్స్ వర్కర్లు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. మహిళ సెక్స్ వర్కర్ల స్నేహ సొసైటీ అందిస్తున్న సేవలను అభినందించారు. జిల్లాలో మహిళ సెక్స్ వర్కర్లు నలుగురికి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. డీపీఎం సుధాకర్, తాటివీరేశం, మొయిజ్‌అహ్మద్, నాగరాజు, మహిళా సెక్స్ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం బీఎస్‌రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను జెడ్పీచైర్మన్ విఠల్‌రావు ప్రారంభించారు. ఫౌండేషన్ నిర్వాహకుడు బీఎస్‌రావ్, ప్రిన్సిపాల్ శ్రీరాం కుమార్, ఏడీఈ తోట రాజశేఖర్, పాల్గొన్నారు.

నూతన కార్యవర్గానికి అభినందన



నిజామాబాద్‌నాగారం: తెలంగాణ విద్యుత్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని విద్యుత్ శాఖ ఎస్ఈ రవీందర్ శనివారం అభినందించారు. ఆయన మాట్లాడుతూ.. సమస్యలను తమ దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తామన్నారు. డీఈ ముక్తర్, నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం..

పెన్షనర్స్ అసోసియేష గౌరవ సలహాదారుడుగా సుబ్బారావు, అధ్యక్షుడిగా పంచరెడ్డి లక్ష్మన్, వర్కింగ్ ప్రసిడెంట్ ధర్మరాజ్, ఉపాధ్యక్షుడిగా నారాయణ, నర్సారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ అంజాగౌడ్, జాయింట్ సెక్రటరీగా ప్రకాష్, ఆఫీస్ సెక్రటరీ సుధాకర్, ఆర్గనైజింగ్‌సెక్రటరీ సత్యనారాయణ, కోశాధికారి భూమయ్య ఎన్నికయ్యారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

ఖలీల్‌వాడి: ప్రజలు మద్యం తాగి వాహనాలు నడపొద్దని, న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని టౌన్ సీఐ నరహరి ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడానికి ఎక్కడ కూడా ఎటువంటి ప్రత్యేక కార్యక్రమాలకు అనుమతి లేదన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలను తప్పక పాటించాలన్నారు.నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, ప్రశాంత వాతావరణంలో చేసుకోవాలని, ఒక చక్కటి సాంప్రదాయానికి నాంది పలకాలని కోరారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	60	90	పచ్చిమిర్చి	50	75
జీరకాయ	60	90	దోసకాయ	20	40
దొండకాయ	40	60	ఆలుగడ్డ	16	30
జిర్నీసుకాయ	40	70	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	60
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	30	50	కరివేపాకు	60	80
మెంతికూర	70	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

\- సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	63,450	వెండి (కిలో)	77,300
22 క్యారెట్స్	58,506		

\- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఫ్యాషియన్)

స్క్రీన్-2	సలార్ 10.20, 7.20, 10.30 హాయ్ నాన్న(తెలుగు)-1.30 డెవిల్(తెలుగు)-4.25
స్క్రీన్-3	డెవిల్(తెలుగు)-10.15,7.30,10.30 సలార్(తెలుగు)- 1.10,4.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సలార్(తెలుగు)- 11.25, 6.10, 9.45 బాబుల్‌గమ్(తెలుగు)-3.00
స్క్రీన్-2	డెవిల్(తెలుగు)-11.15,6.00 సలార్(తెలుగు)-2.25 9.10
స్క్రీన్-3	బద్మాష్ గాలీకీ(తెలుగు)-12.25 ఉమాపతి(తెలుగు)-3.15 హాయ్ నాన్న(తెలుగు)-6.45 యానిమల్(తెలుగు)-10.00
స్క్రీన్-4	డుంకీ(హిందీ)-12.20 6.55 హాయ్‌నాన్న(తెలుగు)-3.40 బబుల్‌గమ్(తెలుగు)-10.15
దేవి	డెవిల్(తెలుగు)
నటరాజ్	బబుల్‌గమ్(తెలుగు)
లలితామహల్	సలార్(తెలుగు)
విజయ్	సలార్(తెలుగు)